బాల బాలికల కొరకు

# అర్బయీనె అత్ఫాల్

(నలుబది హదీసులు)

ప్రచురణ

నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

బాల బాలికలతో గుర్తు చేయించడానికి

**నలుబది హదీసులు** అనగా

# అర్బయీనె అత్ఫాల్

**ఎంపిక**

హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ గారు

రజియల్లాహు తఆలా అన్‌హు

**ధృవీకరణ**

హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్హాఖ్ గారు

రజియల్లాహు తఆలా అన్‌హు

**ప్రచురణ**

నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْم     نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْم

# పరిచయం

## (హజ్రత్ మీర్ ముహమ్మద్ ఇస్మాయీల్ రజియల్లాహు అన్హు)

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రవచించిరి. “నా సమాజమునకు ధర్మమును అర్థము చేయించుటకు నలుబది హదీసులు గుర్తు చేసిన వ్యక్తిని అల్లాహ్ తఆలా ప్రళయ దినమున విద్యావంతులలో పరిగణించును. అనంతరం నేను అతని కొరకు సిఫారసు చేయుదును, నేను అతని పక్షమున సాక్ష్యమిత్తును”.

ఈ పవిత్ర వాక్యమును పాటించుచు నేను నలుబది హదీసుల గుచ్ఛమును సిద్ధము చేసినాను. దీనిని సులభముగా సామాన్య ప్రజలే కాక స్త్రీలు, చిన్న బాల బాలికలు కూడ అర్థము చేసుకొని గుర్తు చేయగలరు. ఎందుకనగా అధిక హదీసులు 2 పదాలు మాత్రమే కలిగియున్నవి. 3 పదాలు యున్న వాటిలోని ఒక పదమును ఉర్దు చదివిన (తెలిసిన) ప్రతి ఒక్కరు సులభంగా అర్థము చేసుకోగలరు.

పైన తెలిపిన ప్రవక్త ఆదేశముతో పాటు 40 హదీసులను సమకూర్చిన వ్యక్తి గురించి ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్త ఇట్లు గలదు. مَنْ تَرَكَ اَرْبَعِيْنَ حَدِيْثًا بَعْدَ مَوْتِهٖ فَهُوَ رَفِيْقِيْ فِي الْجَنَّةِ అనగా “తను చనిపోయిన తరువాత 40 హదీసులను వీడిన వ్యక్తి స్వర్గములో నాతో యుండును”. ఈ కారణము వల్లనే నేను ఈ హదీసులను పుస్తక రూపంలో ముద్రించినాను. అల్లాహ్ తఆలా ఆమోదించుగాక! ఈ కూర్పును ప్రజల కొరకు లాభదాయకము చేయుగాక! (ఆమీన్)

**సూచన**: హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ (రహ్మ) గారి అర్బయీన్‌లోని ఒక్క హదీసు కూడ ఈ కూర్పులో లేదు.

హుజూర్ సయ్యదుల్ ముర్సలీన్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనములలోని నలుబది హదీసులు.

## 1. اَلدِّيْنُ النَّصِيْحَةُ

## అద్దీనున్నసీహతు

## (ధర్మ సారాంశమనగా సర్వ మేలు)

ప్రజల మేలు కావచ్చును, ప్రవక్త మేలు కావచ్చును లేదా దేవుని మేలు కావచ్చును. అనగా దేవుడు స్థాపించిన సంస్థ ప్రగతి కొరకు ప్రయత్నించుట, ప్రచారములో ప్రవక్తకు సహకరించుట, ప్రజా సేవ చేయుట.

## 2. اِجْتَنِبُوا الْغَضَبَ

## ఇజ్తనిబుల్ ఘజబ

## (అతి కోపమునకు గురి కాకుము)

ఒక్కో సారి అది దూషణ, కలహము లేదా హత్యకు కారణమగును

## 3. اَدُّوْا زَكٰوتَكُمْ

## అద్దూ జకాతకుమ్

## (మీరు మీ జకాత్ (దానము) చెల్లించుము)

ఎందుకనగా జకాత్ పేదలకు సహాయపడును, ధనమును పవిత్రము చేయును

## 4. اِحْفَظْ لِسَانَكَ

**ఇహ్ఫజ్ లిసానక**

**(నీవు నీ నాలుకను రక్షించుకొనుము)**

నిందారోపణ, అబద్ధము, చాడీలు, వివాదము, పీడనమైన మాటలతో, అసభ్య, దూషణలతో

## 5. اَرْحَامُكُمْ اَرْحَامُكُمْ

**అర్హాముకుమ్ అర్హాముకుమ్**

**(మీ బంధువులు తుదకు మీ ఆత్మీయ బంధువులే)**

కనుక వారి సంతోషము, వ్యవహారము, సహాయము ఇతరుల కంటే ఎక్కువ చేయవలెను.

## 6. اَرْشِدُوْا اَخَاكُمْ

**అర్షిదూ అఖాకుమ్**

**(తన సోదరునికి మార్గదర్శనము చేయుము)**

అనగా విద్యాబోధన, శిక్షణ లేదా ఉపదేశము, నచ్చచెప్పడం ద్వారా వారి మేలుకు ప్రయత్నించుము. తద్వారా వారు పుణ్యులగుదురు.

## 7. اِشْفَعُوْا تُوْجَرُوْا

**ఇష్ఫవూ తూజరూ**

**(సిఫారసు చేయుము. మీకు సిఫారసు చేసినందుకు ఫలితము దక్కును)**

ప్రపంచములో కొన్ని సిఫారసు (మాధ్యస్థము) ద్వారా నడుచును. ఒక అర్హుని కొరకు సిఫారసు చేసినచో అతనికి లబ్ధి కలిగే అవకాశమున్నప్పుడు అస్సలు వెనుకాడకూడదు. కాని ఎవరిపై హింసకు పాల్పడకూడదు.

## 8. اَسْلِمْ تَسْلَمْ

**అస్లిమ్ తస్లమ్**

**(ఇస్లాం స్వీకరించుము. తద్వారా నీవు ప్రతి దుష్టత్వము, పాపము, నష్టము నుండి రక్షించబడెదవు)**

అందుకే ఇస్లాం శాంతియుత మతమని అనబడును.

## 9. اَطِعْ اَبَاكَ

**అతీ అబాక**

**(తన తండ్రి విధేయత వహించుము)**

తండ్రి విధేయత సంతానము కొరకు అదృష్టమే కాక నిజమైన శ్రేయోభిలాషి, అనుభవజ్ఞుడైనందున అతని విధేయత లాభదాయకమగును.

## 10. اِعْتَكِفْ وَصُمْ

**ఈతకిఫ్ వ సుమ్**

**(ఉపవాసముంటూ ఈతికాఫ్‌లో కూర్చొనుము)**

అనగా ఉపవాసముండనిదే ఈతికాఫ్‌లో కూర్చొన

కూడదు. ఈతికాఫ్‌లో కూర్చొను వ్యక్తి తప్పక ఉపవాసము యుండవలెను. లేనిచో ఈతికాఫ్ వృధా అగును.

## 11. اَعۡلِنُوا النِّكَاحَ

## ఆలినున్నికాహ

**(నికాహ్ (వివాహము) ను ప్రకటించుము)**

అనగా గుప్త నికాహ్ (వివాహములు) అసమంజసమైనవి.

## 12. اَكۡرِمِ الشَّعۡرَ

## అక్రిమిష్షర

**(కేశములను గౌరవించుము)**

అనగా కేశముల (వెంట్రుకల) ను పరిశుభ్రముగా వుంచుకొంటూ దువ్వుకొనుము. రెండవ విషయము: బాలునికి గడ్డము, మీసములు వచ్చిన తరువాత అతనితో పిల్లల వలె ప్రవర్తించకుము. మూడవ విషయము: తెల్ల వెంట్రుకలు గల వ్యక్తి అయినచో అతని వెంట్రుకల వలన అతన్ని గౌరవించుము

## 13. اَلۡاَعۡمَالُ بِالۡخَوَاتِيۡمِ

## అల్ ఆమాలు బిల్ ఖవాతీమి

**(కర్మలు ఫలితములపై ఆధారపడి యున్నవి)**

మెరుగైన ఫలితము వెలువడినచో కర్మలు ఆమోదించ బడినవని భావించుము. లేనిచో పనికిమాలినవగును.

**14. اُوْصِيْكُمْ بِالْجَارِ**

**ఊసీకుమ్ బిల్ జారి**

**(పొరుగు వారితో సత్ప్రవర్తనతో మెలగాలని నేను మీకు ఆదేశించుచున్నాను)**

సత్సమాజము, శాంతి స్థాపనకు ఇదొక గొప్ప సూత్రము

**15. اَكْرِمُوْا اَوْلَادَكُمْ**

**అక్రిమూ ఔలాదకుమ్**

**(తమ సంతానమును గౌరవించుము)**

తద్వారా వారిలో స్వాభిమానము ఏర్పడును, తద్వారా చెడు మాటల నుండి దుష్కర్మల నుండి వారు దూరముండగలరు. సంతానమును ఎల్లప్పుడు కోపముతో సంబోధించుట కూడ మంచిది కాదు.

**16. اَلْاَمَانَةُ عِزٌّ**

**అల్ అమానతు ఇజ్జున్**

**(నిజాయితితో గౌరవము లభించును)**

ప్రపంచములో నిజాయితి పరునికి ఎంతో గౌరవము గలదు. అందుకే ప్రతి ప్రవక్త اِنِّیْ لَكُمْ رَسُوْلٌ اَمِیْنٌ అని తన గౌరవమును ఒప్పించిన తరువాత సత్య సందేశము అందించెను.

## 17. اَلْاَيْمَنُ فَالْاَيْمَنُ

## అల్ ఐమను ఫల్ ఐమను

**(కుడి ప్రక్కనున్న వ్యక్తికి ప్రాధాన్యత గలదు)**

సభలో కుడి ప్రక్కనున్న వారికి హక్కులలో ప్రాధాన్యత గలదు. భోజనము వడ్డించుట, సలహా సేకరణ మొ॥ విషయములలో వారిని గుర్తుంచుకొనుము.

## 18. بَجِّلُوا الْمَشَائِخَ

## బజ్జిలుల్ మషాఇఖ

**(పెద్దలను గౌరవించుము)**

ఎందుకనగా నవయువకుల కంటే వారికి విద్య, అనుభవము ఎక్కువుండును

## 19. تَعَلَّمُوا الْيَقِيْنَ

## తఅల్లముల్ యఖీన

**(నమ్మకమును అలవర్చుకొనుము)**

అన్ని కర్మల ఆధారము నమ్మకముపై గలదు. విశ్వాస తుది ఘట్టము కూడ నమ్మకమే. లేనిచో నమ్మకము లేని వ్యక్తి మాటలలోనే తన జీవితమును వృధా చేయును. కర్మలు, విశ్వాస గొప్ప ఫలితములను పొందలేడు.

## 20. تَـهَادُّوا تَـحَابُّوا

**తహాద్దూ తహాబ్బూ**

**(ఒకరు మరొకరికి కానుకలు ఇచ్చిపుచ్చుకొనుము తద్వార పరస్పరము మీలో ప్రేమ అధికమగును)**

పరస్పరము ప్రేమ పెంచుకొనుటకు ఇది అత్యంత గొప్ప పద్ధతి.

## 21. اَلتَّعْزِيَةُمَرَّةٌ

**అత్తాజియతు మర్రతున్**

**(పరామర్శ ఒక్కసారే చాలు)**

అనగా ఎవరైనా మరణించినచో అక్కడికి వెళ్ళి ఒక్కసారి పరామర్శించడం సరిపోవును. బంధువులందరు చేరి నలబై రోజుల వరకు అక్కడ విడిది చేయుట అనివార్యము కాదు. ఇవన్నియు ఇస్లామేతర ఆచారములు.

## 22. اَلْـخَالَةُوَالِدَةٌ

**అల్ ఖాలతు వాలిదతున్**

**(చిన్నమ్మ తల్లితో సమానము)**

అనగా ఆమెను తల్లి వలె గౌరవించి సేవ కూడ చేయవలెను. మరో విషయము ఒక స్త్రీ తన పిల్లలను వీడి మృతిచెందినచో ఆ స్త్రీ సోదరితో వివాహము చేసుకొనడంతో ఆమె పిల్లలకు తమ తల్లి తిరిగి వచ్చినట్లగును.

## 23. اَلدُّعَآءُ هُوَ الْعِبَادَةُ

**అద్దుఆఉ హూవల్ ఇబాదతు**

**(దుఆయే అసలు ప్రార్థన)**

దుఆను ప్రార్థనతో విడదీసిన వారు పెద్ద తప్పు చేసినారు. వాస్తవానికి దుఆ వలన దాసునికి దేవునితో సంబంధము ఏర్పడును. అందుకే ఇది ప్రార్థనకు మూలము లేదా దుఆయే ప్రార్థన అని అనవచ్చును.

## 24. اَلدُّنْيَا مَزْرَعَةُ الْاٰخِرَةِ

**అద్దున్యా మజ్రఅతుల్ ఆఖిరతి**

**(ఇహలోకము పరలోకమునకు పొలము వంటిది)**

అనగా ఇహలోకములో చేసిన కర్మల ఫలితము పరలోకములో తప్పక లభించును. కనుక ఇక్కడ సత్కర్మలు చేయుము, అక్కడ మీకు వాటి ఫలితము లభించును.

## 25. صُوْمُوْا تَصِحُّوْا

**సూమూ తసిహ్హూ**

**(ఆరోగ్యము పొందుటకు ఉపవాసముండుము)**

అనగా ఉపవాసపు ఒక ఉద్దేశము మానవునికి ఆరోగ్యము లభించుట కూడ. శరీరములోని వ్యర్థ పదార్థములు అంతమై శరీరము సరియైన స్థితికి వచ్చును. కాని రోగికి కూడ స్వస్థత కలుగునని దీని భావము కాదు.

## 26. اَلْعَيْنُ حَقٌّ

### అల్ ఐను హఖ్ఖున్

### (దిష్టి తగులుట నిజమే)

దిష్టి తగులుట హిప్నాటిజంలోని ఒక భాగమే. కనుక దీనిని తిరస్కరించుట మంచిది కాదు. ఈ అంశమును వివరంగా తెలుపవలసి యున్నను ఇచట అందుకు ఆస్కారము లేదు.

## 27. اَلصَّبْرُ رِضًا

### అస్సబ్రు రిజన్

### (దైవ నిర్ణయమును అంగీకరించుటయే సహనము)

మనసులో దైవ నిర్ణయమును ద్వేషించుకుంటు ఏమి చేయలేనప్పుడు మేము సహనము పాటించినామని చెప్పుట సరికాదు.

## 28. اَلْمُحْتَكِرُ مَلْعُوْنٌ

### అల్ముహ్తకిరు మల్ఊనున్

### (ధర పెరిగిన తర్వాత విక్రయించు ఉద్దేశముతో ధాన్యమును నిలువ చేయు వ్యక్తి దైవ దయను కోల్పువును)

ఇటువంటి వ్యక్తి ప్రతి మతము, ప్రతి జాతిలో నిజముగనే శపించదగ్గ వ్యక్తి. అతని ఉద్దేశమే దుష్టమైనది.

అనగా ఆహార పదార్థములను నిలువ చేసి కృత్రిమ కొరత సృష్టించి ప్రజలు ఆకలితో అల్లాడుతున్న సమయమున అధిక ధరతో వారికి విక్రయించి డబ్బు సంపాదించుట.

## 29. اَلْمُسْلِمُ اَخُو الْمُسْلِمِ

**అల్ ముస్లిము అఖుల్ ముస్లిమి**

**(ఒక ముస్లిం మరో ముస్లింనకు సోదరుడు)**

కనుక ముస్లిములు పరస్పరము సోదరభావము, ఆప్యాయతతో వ్యవహరించ వలెను. పవిత్ర ఖుర్ఆన్ కూడ اِنَّمَا الْمُؤْمِنُوْنَ اِخْوَةٌ అని సూచించెను.

## 30. اَلْمَطْعُوْنُ شَهِيْدٌ

**అల్‌మత్‌వూను షహీదున్**

**(మహమ్మారితో మరణించిన వ్యక్తి అమరుడు)**

అనగా ఒక ముస్లిం మహమ్మారితో మరణించినచో అతను (షహీద్) అమరునిగా పరగణించబడును. ఎందుకనగా మహమ్మారి బాధ వలన అతని పాపములు క్షమించబడును.

## 31. لَا وَصِيَّةَ لِوَارِثٍ

**లా వసియ్యత లివారిసిన్**

**(వారసుని కొరకు వీలునామ సరికాదు)**

అనగా శాసనము ప్రకారము వారసులుగాయున్న కుమారుడు, తండ్రి, భార్య మొ॥ వారి కొరకు వారసత్వము కాక మరల వీలునామ సరికాదు. ఒకరికి స్వయముగా శాసనము వారసత్వము అందించినప్పుడు అంతకు మించి ఇవ్వడము అసమంజసము. కాని వారసులలో లేని సోదరి, సోదరుడు, మనుమడు మొ॥ వారి కొరకు ధనములోని మూడవ భాగములోని కొంత వీలునామ ద్వార బహుకరించ వచ్చును.

## 32. لَاتَعُدْ فِيْ صَدَقَتِكَ

## లా తఉద్ ఫీ సదఖతిక

**(తన దానమును తిరిగి తీసుకోకుము)**

ఒక వస్తువును ఒకసారి దానము చేసిన తర్వాత దానిని తిరిగి తీసుకొనుట లేక దాని ధర చెల్లించి తిరిగి పొందుట కూడ నిషేధమే. కాని ఒక వ్యక్తికి మరొక వ్యక్తి దానము ఇచ్చినచో దానము పొందిన వ్యక్తి ఆ దానమును కానుక రూపములో తన మిత్రులకు అందించవచ్చును.

## 33. اَلنَّدَمُ تَوْبَةٌ

## అన్నదము తౌబతున్

**(పాపము చేసిన తరువాత బాధపడడమే నిజమైన పశ్చత్తాపము)**

పాపమునకు పాల్పడిన తరువాత బాధ, లజ్జకు గురికాకుండా కేవలం నోటితో పశ్చత్తాపపడడం నిరర్థకం.

## 34. اِجْتَنِبُوْا كُلَّ مُسْكِرٍ

**ఇజ్తనిబూ కుల్ల ముస్కిరిన్**

**(ప్రతి మత్తు పదార్థము నిషేధము)**

ఎందుకనగా మత్తుకు గురి చేసే ప్రతి అలవాటు ఆరోగ్య నాశనము, అలవాటుకు బానిస, అవివేకమునకు గురి చేయును.

## 35. لَا تَتَمَنَّوُا الْمَوْتَ

**లా తతమన్నవుల్ మౌత**

**(మరణమును ఆశించకుము)**

ఎందుకనగా మరణము తరువాత మానవుని కర్మలు నిలిచిపోవును. అతను కోరికలను కోరుచు తుదకు ఆత్మ హత్య ఆలోచనలు కలిగే అవకాశమున్నది. మృత్యువును ఆశించడమనగా ఇటువంటి వ్యక్తి దేవుని ప్రాపంచిక వరములను నిరాకరించుట కూడ అగును. ఇక్కడ దేవుని ఏ వరము నాపై లేదని భావించును.

## 36. اَلسَّلَامُ قَبْلَ الْكَلَامِ

**అస్సలాము ఖబ్లల్ కలామి**

**(మాట్లాడక ముందు సలాం చేయుము)**

అనగా ఒకరిని కలిసినప్పుడు లేదా ఒక సభలో ప్రవేశించినప్పుడు సలాం చేసిన తరువాతనే మాట్లాడుము.

## 37. تَرْكُ الدُّعَآءِ مَعْصِيَةٌ

**తర్కుద్దుఆయి మాసియతున్**

**(దుఆను వీడడం పాపము)**

దేవునికి మా స్థితులు బాగుగా తెలియును. అందుకే అతనితో యాచించుట లేదా దుఆ చేయుట సమంజసము కాదని భావించేవారు గమనించగలరు.

## 38. زِنْ وَارْجِحْ

**జిన్ వర్జి**

**(తూకము వేసినప్పుడు ఎక్కువ తూకము వేయుము)**

ఈ ఉపదేశము వ్యాపారులకు ప్రత్యేకమైనది. నష్టము కలిగించడం లేదా తక్కువ తూకము వేయడం బదులు వాస్తవముగా ఉపకారముతో కొద్ది పాటు ఎక్కువనే జోకవలెను.

## 39. اِتَّقُوا اللّٰهَ فِي النِّسَآءِ

**ఇత్తఖుల్లాహ ఫిన్నిసాయి**

**(స్త్రీల గురించి అల్లాహ్ తఆలాతో భయపడుము)**

ఎందుకనగా వారు బలహీనం, అల్ప విద్య, ఒకరి అధీనంలో యుందురు. కనుక వారి హక్కులను చెల్లించుము, వారిని ఉన్నత రీతిలో తీర్చిదిద్దుము.

## 40. طَلَبُ الْحَلَالِ جِهَادٌ

## తలబుల్ హలాలి జిహాదున్

### (ధర్మబద్ధ ఆహారము పొందుట జిహాద్ అనబడును)

నేటి యుగంలో ప్రత్యేకంగా ధర్మబద్ధ ఆహారము పొందుట చాలా కష్టమే. దొంగల వీధి, మోసము, కుట్ర, దోపిడి, వాగ్దాన ఉల్లంఘన, హక్కులను హరించుట, అవినీతి ఎంత సర్వ సాధారణమైనదనగా ధర్మబద్ధము, నిషేధములో భేదము లేనే లేదు. పాల వ్యాపారి ఒక వైపు ఉపవాసముంటూ రెండవ వైపు పాలలో నీళ్లు కలుపుటకు నీళ్ల చెంబు చేతిలో యుండును. నెలకు వంద రూ॥ ఉద్యోగి ధర్మబద్ధంగా వివాహము చేసుకునే బదులు నా వేతనము ఐదు వందల రూ॥ అయినప్పుడు నేను వివాహము చేసుకుంటానని భావించును. అప్పటి వరకు తన కోరికలను పూర్తి చేసుకొనుటకు శాసనము నిషేధించిన అనేక పద్ధతులను ఇష్టమొచ్చినట్లు వినియోగించును.


| | | |
|---|---|---|
| Booklet | : | Arbaeen-e- Atfal |
| Compiled by | : | Mir Muhammad Ismail [rz] |
| Translated into Telugu by | : | Hafiz Syed Rasool Niyaz |
| Published by | : | Nazarat Nashr-o-Isha'at, Sadr Anjuman Ahmadiyya Qadian Dist: Gurdaspur, Punjab, India,143516 |
| Printed at | : | Fazl-e-Umar Printing Press Qadian |
| First Edition | : | 2016 |
| Copies | : | 1000 |

ISBN : 978-93-83882-26-7